GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 30-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రాజాసింగ్ దూకుడు!

### శ్రీరామనవమి వేడుకలతో సత్తా చాటిన గోషామహల్ ఎమ్మెల్యే

## బిజెపిలోకి ఎంట్రీకి హై కమాండ్ గ్రీన్ సిగ్నల్

## ఫలించిన యూపీ సీఎం యోగి మంత్రాంగం



రాజాసింగ్ తిరిగి బీజేపీలో చేరెందుకు ముహూర్తం ఖరారు అయ్యిందా? షరతులతో ఆయనను పార్టీలో చేర్చుకుంటారా? హై కమాండ్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా? యూపీ సీఎం అఖిలేష్ యాదవ్ త్వరలోనే అది సాధ్యమైందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటికి మొన్న శ్రీరామనవమి నాడు పాతబస్తీలో భారీ ర్యాలీ నిర్వహించి సత్తా చాటారు రాజాసింగ్. చంపేస్తామని బెదిరింపులు వచ్చిన ఆయన వెనక్కి తగ్గలేదు. ఏకంగా పాత బస్తీలో వేలాది మందితో ర్యాలీ తీశారు. జైశ్రీరామ్ నినాదాలతో పాత బస్తి మార్మోగిపోయింది. రాజాసింగ్ లాంటి దూకుడు కలిగిన నేతను వదులుకోకూడదని బిజెపి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే మునుపటి మాదిరిగా వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దన్న షరతుతో తిరిగి పార్టీలోకి తీసుకుంటారని ప్రచారం సాగుతోంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

2లో

# లోక్ అదాలత్ కు భారీ స్పం దన

- జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ 5399 కేసుల పరిష్కారం
- 423 ఎఫ్ఐఆర్,1017 ఈ పె ట్టి, 3812 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం
- 49 సైబర్ క్రైమ్ కేసులలో బా ధితులకు రూ 9,95,846/- తి రిగి వచ్చేలా కోర్టు ద్వారా ఉత్త ర్వులు జారీ
- 147 ఎక్సైజ్ కేసులకు గాను 7,35,000/- జరిమానా
- లోక్ అదాలత్ విజయానికి కృ షిచేసిన సిబ్బంది,

2లో



# ఘనంగా సీతారాముల తెప్పోత్సవం

2లో

# రాజాసింగ్ దూకుడు!



బిజెపి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టారు రాజాసింగ్. అయితే తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడం.. ఎన్నికలకు ముందు పార్టీలోకి తీసుకోవడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా హిందుత్వ వాదాన్ని బలంగా వినిపించడంలో ముందుంటారు రాజాసింగ్. గతంలో హిందుత్వవాదం విషయంలో బిజెపి హై కమాండ్ తో విభేదించి బయటకు వెళ్లిపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు తిరిగి బిజెపిలో చేరారు. గోషామహల్ నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన ఆయన.. ప్రోటెం స్పీకర్ గా ఎంఐఎం నేత ఉండడంతో పదవికి ప్రమాణస్వీకారం కూడా చేయలేదు. మళ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ వచ్చిన తర్వాత మాత్రమే ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అంతలా హిందుత్వవాదం విషయంలో పట్టుదలగా ఉండే నేత. గోషామహల్తో పాటు పాత బస్తీలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న నేత రాజాసింగ్.

**బిజెపి రాష్ట్ర పగ్గాలు కావాలని..**

బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోరుకున్నారు రాజాసింగ్. మూడుసార్లు బిజెపి అభ్యర్థిగా విజయం సాధించిన తనకు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అవసరం అనుకుంటే ఓటింగ్ ద్వారానైనా తానే అధ్యక్షుడిని అవుతానని నమ్మకంగా చెప్పారు. అయితే బిజెపి హై కమాండ్ అధ్యక్షుడిగా రామచంద్రరావును ఎంపిక చేసింది. ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని సూచించింది. అయితే ఎట్టి పరిస్థితుల్లో అధ్యక్ష పదవి కోసం పోటీ చేస్తానని రాజాసింగ్ పట్టుబట్టారు. అందుకు హై కమాండ్ అంగీకరించకపోవడంతో రాజాసింగ్ బిజెపి ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. అయితే హై కమాండ్ సైతం ఆయనను ఒప్పించే ప్రయత్నం చేయలేదు. అయితే ఆయన రకరకాలుగా చాలా పార్టీల్లో చేరుతారని ప్రచారం నడిచింది. కానీ చివరకు బిజెపిలోనే కొనసాగేందుకు ఆయన ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు రాజాసింగ్. ఆ పార్టీ తరఫున 2009లో కార్పొరేటర్ గా ఎన్నికయ్యారు. ఆ పదవిలో 2014 వరకు కొనసాగారు. తర్వాత బిజెపిలో చేరి ఆ పార్టీ టికెట్ పై అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. 2018, 2023 ఎన్నికల్లో గెలిచి సత్తా చాటారు. అయితే రాష్ట్ర పగ్గాలు అందుకోవాలని భావించారు. హై కమాండ్ ఇవ్వకపోవడంతో రాజీనామా చేశారు. వేరే ఆప్షన్ లేకపోవడంతో బీజేపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ద్వారా పెద్దలతో మాట్లాడారు. బిజెపి పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అందుకే శ్రీరామనవమి వేడుకలను ఓ రేంజ్ లో జరిపి ఆకట్టుకున్నారు రాజాసింగ్.

# లోక్ అదాలత్‌కు భారీ స్పందన

**ఆదిలాబాద్ :** మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పం దన వచ్చిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదివారం పో లీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్ర మంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రా జీమార్గమే రాజమార్గం అం టూ జిల్లా ప్రజలు, విశేష స్పం దనను చూయించి రాజి కుదు ర్చుకొని, ఇరు వర్గాల కక్షిదా రులు విజయవంతంగా కేసు లను పూర్తి చేసుకున్నారని తె లిపారు. జిల్లాలోని పరిష్క రిం చబడిన కేసులు మొత్తం 5399 కేసులుగా గుర్తించబడినదని తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 423 పరిష్కరించగా, 1017 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 3812 ఉండగా వాటికి రూ 38,13,000/- ఫైన్ విధించినట్లు తెలియజేశారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 49 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 9,95,846/- ఉత్తర్వులు వచ్చినట్టు తెలిపారు. ప్రత్యేకంగా 147 ఎక్సైజ్ కేసులను పరిష్కరించినట్లు దానికి గాను 7,35,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన పోలీసు సిబ్బంది ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి సిబ్బంది సీఐ అంజమ్మ, ఎస్ఐలు దివ్యభారతి, హకీం, సిబ్బంది సుభాష్ యాదవ్, శ్రీనివాస్, అత్తవుల్లా, లఖన్, వినోద్, సతీష్వర్, పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## ఘనంగా సీతారాముల తెప్పోత్సవం

**గోదారి నదిలో విహరించిన శ్రీసీతారాములు**

**ఖానాపూర్** ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని గౌతమి నది తీరాన శ్రీరాంనగర్లో గల అత్యంత పురాతనమైన శ్రీ సీతారామా లక్ష్మణ ఆంజనేయ దేవాలయ శ్రీరామనవమి నవరాత్రులు తోపాటు కళ్యాణం ఘనంగా జరిగింది అనంతరం శనివారం సాయంత్రం స్థానిక గోదావరి నదిలో తెప్పోత్సవ కార్యక్రమం శాస్త్రవేత్తంగా వందలాదిమంది ఆంజనేయ స్వామి భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ అర్చకులు విష్ణుంబట్ల కీర్తి రాఘవ శర్మ, ఆలయ అధ్యక్షులు బుక వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు డా: రాము, ఎలిశెట్టి లింగేశ్వర్, పంబాల భీమేశ్వర్, అయిందాల జనార్ధన్ గడదాసు రవిచరణ్ హనుమాన్ భక్త బృందం తదితరులు పాల్గొనగా గోదావరి ప్రాంతం సాయంత్రం రామనామ స్మరణతో మారుమోగింది

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అశ్విన్ రెడ్డి

**నేరడిగొండ:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన లింగాల సత్యనారాయణ గౌడ్ దశదిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి హాజరై, సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ, సత్యనారాయణ గౌడ్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న ఆయన, మృతుని కుమారుడు సంతోష్ గౌడ్ మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అశ్విన్ రెడ్డి వెంట రవీందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, చిన్నూ రెడ్డి మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెన్షన్ భవనాన్ని ప్రారంభించిన బత్తుల జయమ్మ దాసు

**చౌటుప్పల్, మార్చి 29, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్ ఆదివారం వారి చేతుల మీదుగా పెన్షన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డులోని పెన్షన్ దారులు గతంలో పెన్షన్ తీసుకునేందుకు సరైన సౌకర్యం లేక అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వార్డులోని పెన్షన్ దారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సౌలభ్యంగా ఉండేందుకు వార్డులో కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పెన్షన్ దారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ హన్నుబాయి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్ డి పాషా, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, తూర్పునూరి మల్లేష్,బండారు నరసింహ, బత్తుల దాసు, గుజ్జుల సురేందర్ రెడ్డి,



అత్తర్ పాషా,నిజాముద్దీన్, ఎండి జామీర్, నజీమా, అండాలు, మైలారం పద్మ, దబ్బటి ఉదయ్ గౌడ్, భత్తుల నవీన్, చింతకింది రాకేష్, బండారు విక్రమ్ పాల్గొన్నారు.

# అడవిలో నిప్పు నివారణపై అవగాహన సదస్సు .

**అక్రమ కలప రవాణా చేస్తే కఠిన చర్యలు ఫారెస్ట్ ఆఫీసర్ రామారావు**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** తిరుమలాయపాలెం మండలంలో అడవి లో మంటల నివారణపై ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రేంజ్ ఆఫీసర్ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో అడవుల్లో మంటలు చెలరేగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద అగ్ని ప్రమాదాలకు దారితీస్తుందని, ముఖ్యంగా పొగ త్రాగిన తర్వాత సిగరెట్ ముక్కలు, మాచిసులు నిర్లక్ష్యంగా పడేయరాదని హెచ్చరించారు. మండల పరిధిలోని చేపడుతున్న సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు కాలు కింద పోతున్న అటవీ భూములను ప్రభుత్వం తిరుమలాయపాలెం పులి గుట్ట ప్రాంతంలో భూమిని కేటాయించిందని ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ అటవీ సంపాదన కాపాడుకోవాలని వృక్షాలను కాపాడడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి జీవకోటికి ప్రాణవాయువు అందించేది వృక్షాలేని వాతావరణ సమతుల్యత తో వర్షాలు సరైన సమయంలో కురుస్తాయని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఏసవికాలంలో రైతులు దుక్కులు సిద్ధం చేసుకునే సమయంలో వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు పెట్టడం ద్వారా వృక్షాలకు అంటుకొని పెద్ద ఎత్తున అటవీ సంపద కాలుతుందని అలాంటి పనులు రైతులు చేయొద్దని సూచించారు. జాతీయ రహదారి వెంబడి పెంచుతున్న వృక్షాలను సైతం నిప్పు అంటిస్తున్నారని అలాంటి వారిపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం మండల లో అయినా అక్రమంగా కలప రవాణా చేస్తే కఠిన చర్యలు



తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అడవిలో మంటలు కనిపించిన వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, గ్రామస్థులు కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి సహకరించాలని కోరారు. అలాగే రైతులు పొలాల వద్ద చెత్త దహనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. “అడవి మంటలు ఆర్పండి -- ప్రకృతిని కాపాడండి” అనే నినాదంతో ఈ సదస్సు నిర్వహించబడింది. ఈ ఈ కార్యక్రమం లో ఎంపీ ఓ పి ప్రభాకర్ రెడ్డి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి చల్లా భవ్య గ్రామ సర్పంచ్ ధరావత్ సుజాత ఉపసర్పంచ్ బుర్ర వాసు వార్డు సభ్యులు కొలిచలం కవిత కొమ్ము శ్రీను ఉండేటి ధర్మరాజు వార నాగరాజు నేలమరి రాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి చల్లా భవ్య మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ గ్రామ సర్పంచ్ ధరావత్ సుజాత ఉపసర్పంచ్ బుర్ర వాసు వార్డు సభ్యులు కొల్లిచలం కవిత కొమ్ము శ్రీను ఉండేటి ధర్మరాజు వార నాగరాజు నేలమర్రి రాజు కొల్లిచలం స్వామి ఏగూరి దాసు కొలిచలం శ్రీనివాస్ గ్రామ పెద్దలు ఫారెస్ట్ సిబ్బంది, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు,



# చౌటుప్పల్ లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్,మార్చి 29,క్రైమ్ మిర్రర్ :** తెలుగుదేశం పార్టీ 44వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం చౌటుప్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ పతాకావిష్కరణ జరిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ కోఆర్డినేటర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ 1983 మార్చి 29 తారీకున నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పార్టీని స్థాపించినారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన 9 నెలలోనే పార్టీని విజయ డంకా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కిందన్నారు. టిడిపి పార్టీని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత

**ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడులకే దక్కిందన్నారు.**

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్,చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మండల ప్రచార కార్యదర్శి పాశం రఘుపతి, టిఎన్టిసి అధ్యక్షులు బొంగు బాదుషా,మున్సిపల్ ఉపాధ్యక్షులు తలుపునురి శీను గౌడ్, గోష్క పాండు, చెరుకు అశోక్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శంకరయ్య, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, నూనె వెంకటేశం, కందగట్ల హరికృష్ణ,సంజీవ, సీతయ్య,సిగుళ్ల ఐలయ్య,గుర్రం యాదగిరి, నరసింహ, అంతటి కిష్టయ్య, బుడుగు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కొసనం రాకేష్ రెడ్డి

**చౌటుప్పల్, మార్చి 29, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో ఇందిరమ్మ ఇంటిని పూర్తిచేసుకున్న సుర్వి భావన పులి రాజు గౌడ్ దంపతులు పిలుపుమేరకు ఒకటో వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ లు గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, సుక్క నరసింహ, సుర్వి మహేష్ గౌడ్, బొంగు గణేష్ గౌడ్, సుక్క నరసింహ,సుర్వి జగత్ కుమార్ పాల్గొన్నారు.



# మై సిగంటి మైసమ్మను దర్శించుకున్న బార్ కౌన్సిల్ సభ్యులు ఆకుల మహేష్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ బార్ కౌన్సిల్ కు జరిగిన ఎన్నికలలో విజయ దంకా మోగించి, బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన శ్రీ ఆకుల మహేష్ కుమార్ ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో బసవేశ్వరున్ని, మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి, మైసిగండి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శిరోలి పంతు నాయక్, తహసీల్దార్ జ్యోతి, లింగ బలిజ సంఘం కడ్తాల్ అధ్యక్షుడు చాట్ల సర్వేశ్వర్, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై లక్ష్మీనారాయణ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి బదిలీపై వచ్చి నూతన ఎస్హెచ్ఓగా ఆదివారం రోజు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై లక్ష్మీ నారాయణ.వారు మాట్లాడుతూ శాంతిభద్రతలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మండల ప్రజలు సహకారాన్ని అందించాలనీ అన్నారు.





# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బీసీలకు రాజకీయ అవకాశం కల్పించింది తెదేపా నే కరణం గోపి**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా మల్కాజ్గిరి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సఫిల్గుడా చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం, గాంధీ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కోఆర్డినేటర్స్ కరణం గోపి మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అవకాశం పించింది కల్పించింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించి 9 నెలలు అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ ది అని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్ రావు, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, బిగ్గుల శ్రీనివాస్ , నర్సమ్మ, విశాలి, లక్ష్మి, బిగ్గుల ప్రతాప్, రాజు గౌడ్, ం రమేష్, నర్సింగ్, సుధాకర్, ఈశ్వర్, వరుణ్ బాబు, భాస్కరా చారి, యాదవ్, దర్శన్, రత్న భూషణ్, శ్రీనివాస్ నాయుడు, మోహన్, లక్ష్మణ్, రవి, మధు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసిన ఉపాధి హామీ ఏఫ్ఏలు


**ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్లు బృందం ఐఎన్టీయూసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని కలిసి ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యల పైన వినతి పత్రం ఇస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తమరి ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. వారు స్పందిస్తూ కచ్చితంగా మీ సమస్యల పట్ల 0 అవర్ లో సమయం తీసుకొని అసెంబ్లీలో మాట్లాడడంతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంకల సిద్దిరాజు, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని రమేష్, ఉపాధ్యక్షులు బిచ్చ నాయక్, కోశాధికారి ఉపేందర్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు జి శ్రీనివాస్, శ్రీహరి, టి స్వామి, వెంకటేష్ , సంజీవ, నరసింహ, నరేష్ శ్రీనివాస్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం.. తాటికోల్ క్లస్టర్ రైతులకు తప్పని తిప్పలు!

**దేవరకొండ(క్రైమ్ మిర్రర్):** అన్నదాతకు వెన్నుదన్నుగా నిలవాల్సిన వ్యవసాయ శాఖ అధికారి(ఎఈఓ), గత కొన్ని నెలలుగా క్షేత్రస్థాయిలో కనిపించకపోవడంపై, దేవరకొండ మండలంలోని తాటికోల్ క్లస్టర్ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.! ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అధికారే, అందుబాటులో లేకపోవడంతో సాగు పనులు, ఇతర రాయితీలకు సంబంధించిన వివరాలకు, ఎవరిని సంప్రదించాలో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. తాటికోల్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) గత నాలుగు నెలలుగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా విత్తనాలు, ఎరువుల లభ్యత, పంట నష్ట పరిహారం, ప్రభుత్వ నూతన పథకాల గురించి రైతులకు వివరించాల్సిన బాధ్యత ఏఈవోపై ఉంటుంది. కానీ సదరు అధికారి విధులకు హాజరు కాకపోవడంతో, కార్యాలయాల చుట్టూ తిరగలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. పంటలకు వచ్చే తెగుళ్లు, ఆధునిక సాగు పద్ధతులపై సలహాలు ఇచ్చే నాథుడే కరువయ్యారని వాపోతున్నారు.! క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవడంతో, అర్హులైన రైతులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు, సకాలంలో అందడం లేదనే విమర్శలు గట్టిగానే




వినిపిస్తున్నాయి. ఇప్పటికే గ్రామంలో రైతులకు యూరియా అందక సతమతం అవుతున్నారు. ఆప్ ల ద్వారా బుకింగ్స్ ఎలా చేసుకోవాలో కూడా, రైతులకు అవగాహన కల్పించే, ఎఈఓనే దుమ్మాలు కొట్టడంపై రైతులు కన్నెర్ర చేస్తున్నారు.. కష్టకాలంలో సాయం చేయాల్సిన అధికారి, కార్యాలయంలో క్షేత్ర స్థాయిలో కనిపించకపోవడం విడ్డూరమని రైతులు వాపోతున్నారు.? ?రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఈ విషయంపై తక్షణమే స్పందించి, విచారణ జరపాలని కోరుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుని, రైతులకు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి 31 వేల చెక్కు అందచేత

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామ పంచాయతీకి చెందిన గుండాల దాసు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్ కి అప్లై చేసుకోగా నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారంతో మంజూరు అయిన 31 వేల చెక్కును గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, నవీన్ కుమార్ చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ, నీల నరసింహం,



బత్తిని వెంకటేశం, పెద్దోళ్ల మల్లేశం, యాదయ్య, లచ్చయ్య, మల్లేష్, మల్లేష్, నిరంజన్, పెద్దలు రామకృష్ణ ,నరేష్ పాల్గొన్నారు.

# లాస్ట్ రైడ్లో విన్నింగ్ పాయింట్ సాధించి కబడ్డీ టీమ్‌ను గెలిపించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఎమ్మెల్యేల క్రీడా పోటీలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన క్రీడా ప్రతిభను చాటిచెప్పారు. కబడ్డీ పోటీలలో పాల్గొన్న ఆయన, మ్యాచ్ మొత్తం కీలకమైన పాయింట్లు సాధించడమే కాకుండా, చివరి క్షణాల్లో అత్యంత కీలకమైన లాస్ట్ రైడ్ విన్నింగ్ పాయింట్‌ను సాధించి తన జట్టుకు విజయం అందించారు. ఆలేరు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సమయంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన అదే ఉత్సాహం, పట్టుదలతో ఈ క్రీడల్లో కూడా పాల్గొని తన నాయకత్వాన్ని మరోసారి నిరూపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మరియు సహచర ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్యని అభినందించారు.

# మృతురాలు పంజాల లక్ష్మమ్మ కుటుంబానికి బియ్యం అందజేత

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పంజాల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు, కంచలగుంటి గౌడ యూత్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, మాజీ అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్లు బూడిది నాగరాజు గౌడ్, పంజాల కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్ బూడిద శేఖర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు దబ్బేటి దయానందం గౌడ్, మల్లం నవీన్ గౌడ్, పంజాల మల్లయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, మోలుగురి రాజు గౌడ్, తొండల అనిల్ గౌడ్, పంజాల కాశి గౌడ్, గుండెగాని కిరణ్ గౌడ్, మాద సోములు గౌడ్, లోడి అయితయ్య గౌడ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**బిజెపి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామం చౌరస్తా వద్ద గ్యాస్ సిలిండర్లు బ్లాక్ దందా నడుస్తోంది అని భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు సిలిండర్లు లేవని చెప్పి వారు అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మండి పడ్డారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఏజెన్సీలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆధికారులను కోరారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,తెలుగు వారి గుండెల్లో గుడి కట్టుకున్న దేవుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలంకరణ చేసిన ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి రేగు బాల నరసయ్య. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్ ఏర్పాటు చేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం ఎక్స్ రోడ్ నుండి ఆత్మకూరు సబ్స్టేషన్ వరకు బిటి రోడ్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిటి రోడ్లు ఏర్పాటు చేయాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సిసి రోడ్లు బీటీ రోడ్లు నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా రోడ్ల నిర్మాణం లేక రోడ్లు నిర్మాణం చేయలేక పోవడం వల్ల అంతర్గత రోడ్లు మట్టి రోడ్లుగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పట్టణాల్లో ఉన్న స్థానిక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన ఆత్మకూరు మండల కేంద్రంలో సబ్ స్టేషన్ నుండి ఆత్మకూరు తిమ్మాపురం ఎక్స్ రోడ్ వరకు బీటీ రోడ్డు లేక ప్రజలు ప్రమాదాలు జరుగుతున్నవనీ, వర్షం పడడంతో



రాకపోకులకు అంతరాయం కలిగి అనేక సమస్యలకు గురవుతున్నారని ఈ సమస్య పరిష్కరించడంలో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు అధికారులకు చిత్తశుద్ధి లేదని మండలంలో స్థానికంగా పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణం చేపట్టి సిసి రోడ్లు లేదా బిటి రోడ్లలకు నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం,సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రాసమల్ల సత్తయ్య,మల్లెల శ్రీశైలం,ఏపూరి బుగ్గరాములు, నరేష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఓ యువత మేలుకో – దేశాన్ని ఏలుకో

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** నేటి కంప్యూటర్ యుగంలో యువత మానసికంగా మరియు శారీరకంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియా పేరుతో ఎక్కువ సమయం మొబైల్ మరియు కంప్యూటర్లతో గడుపుతూ, ఆన్లైన్ గేమ్స్కు బానిసలవుతున్నారు. ఈజీ మనీ సంపాదన వస్తుందనే ఆశతో ఆన్లైన్ గేమ్స్లో పెట్టుబడులు పెట్టి,తమ జీవితంతో పాటు తమ కుటుంబాలను కూడా ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాబట్టి యువత కంప్యూటర్ మరియు మొబైల్ వినియోగాన్ని కొంత తగ్గించి,ఫిజికల్, యాక్టివిటీస్, క్రీడలు, వ్యాయామం, చదువు మరియు మంచి అలవాట్లపై దృష్టి పెట్టాలి. శరీరానికి శ్రమ పెట్టి ఆరోగ్యంగా, ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉండాలి. మంచి భవిష్యత్తు కోసం క్రమశిక్షణ,కష్టపడి పని చేయడం మరియు సమాజానికి ఉపయోగపడే మార్గాన్ని ఎంచుకోవాలి. యువత మేలుకొని దేశ అభివృద్ధిలో ముందుండాలని కోరుకుంటున్నానని ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ ఉప



సర్పంచ్ శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేష్ అన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 29:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాడు భువనగిరి పట్టణంలో గల వివేరా హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకొని జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 20 లక్షలతో ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని,జర్నలిస్టులపై దాడులు జరగకుండా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని,అక్రిడేషన్లు కార్డులు త్వరగా ఇవ్వాలని ప్రభుత్వానికి తెలిపారు. బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం,దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న,గౌరవ అధ్యక్షులు మత్యాస్,కార్యదర్శి శ్రీను, సత్యం,వలి పాల్గొన్నారు.



# కొన్యాలలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 29:** హత్నూర మండలం, దక్షిణ ఇండియా సంఘము మెదక్ అధ్యక్ష మండలం సి.ఎస్.ఐ చర్చి పాస్టరేట్ పరిధిలోని కొన్యాల గ్రామంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్త్రీలు, యువత, చిన్నారులు తాటి మట్టాలు చేత పట్టుకుని "జయం జయం హల్లేలూయా... హోసన్నకు విజయం" అంటూ కీర్తనలు పాడుతూ గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా పాల్గొన్నారు. ఈ వేడుకలు భక్తి భావాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు రెవరెండ్ యాన్ గారు, రెవరెండ్ అమృతయ్య గారు మట్టల ఆదివారం ప్రాముఖ్యతను వివరించారు. యేసుక్రీస్తు యెరూషలేములోకి రాజుగా ప్రవేశించిన దినానికి గుర్తుగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ రోజు ఈస్టర్ పండుగకు ముందు వచ్చే ఆదివారం కావడం విశేషం. యేసుక్రీస్తు గర్వంతో కాకుండా వినయంతో గాడిదపిల్లపై యెరూషలేములో ప్రవేశించారని, అది మన జీవితాల్లో వినయం, విధేయత ఎంత ముఖ్యమో తెలియజేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు తమ వస్త్రాలు, తాటి మట్టాలు పరచి యేసును స్వాగతించినట్లే, మన హృదయాలను



కూడా ఆయనకు అర్పించి జీవితాల్లో రాజుగా అంగీకరించాలని సూచించారు. మట్టల ఆదివారం యేసుక్రీస్తు శ్రమల వారానికి నాంది పలికిన పవిత్ర దినమని, ఇది కేవలం ఉత్సవం కాకుండా పాప విమోచనకు దారి తీసిన ఆరంభమని వివరించారు. యేసు నిజమైన రక్షకుడని విశ్వసించి, వినయంతో జీవించాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, సంఘ పెద్దలకు, క్రైస్తవులకు మట్టల ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దైవ సేవకురాలు ప్రమీలమ్మ గారు, సంఘ పెద్దలు, స్త్రీలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

# తాండూరు రజక కులస్తులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**దోబీఘాట్ భూమి ప్రహరీ గోడ కూల్చివేత ,కబ్జాకు ప్రయత్నం తిప్పికొట్టిన ప్రజాసంఘాలు**

**ఎమ్మెల్యే, డిఎస్పీ, మున్సిపల్ చైర్మన్ లతో ఫోన్లో మాట్లాడిన గోపి రజక**

**తాండూరు, మార్చి 29(క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గొల్లచెరువు దగ్గర 45 సం.ల క్రితం సుమారు 2 ఎకరాల భూమిని రజకుల దోబీఘాట్ కోసం కేటాయించడం జరిగింది.గతంలో చుట్టూత ప్రహరీ గోడ నిర్మించడం జరిగింది. 22వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ రాము ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దోబీఘాట్ ప్రహరీ గోడను కూల్చివేయడమే కాకుండా అడిగిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కృష్ణ ,పట్టణ అధ్యక్షులు రాజు లపై దాడి చేసిన విషయం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కె.చంద్రయ్య ద్వారా తెలుసుకొని తాండూరు పట్టణానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీంధర్, జిల్లా ఉపాధ్యక్షులు దౌల్తాబాద్ వెంకటప్ప ఆదివారం చేరుకొని దాడికి గురైన కృష్ణ,రాజులను పరామర్శించడం జరిగింది రజకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ డిఎస్పీ కి ఫోన్ చేసి కౌన్సిలర్ పై కేసు నమోదు చేయాలని కోరగా కేసు నమోదు చేశామని చెప్పారు. ధోబిఘాట్ ప్రహరీ గోడ విషయమై ఎమ్మెల్యే మనోహర్



రెడ్డి కి, తాండూరు మున్సిపల్ చైర్మన్ పట్లొల్ల నీరజ బాల్ రెడ్డి కి ఫోన్ లో గోపి రజక మాట్లాడగా ప్రహరీ గోడ ఎమ్మెల్యే ఫండ్స్ తో నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాహిబ్, తాండూరు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ సాదిక్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు బల్ రాం,రజక సంఘం కార్యదర్శి శాంతకుమార్,రజక సంఘం తాండూరు మాజీ అధ్యక్షులు రమేష్,రవి, గౌరవ అధ్యక్షులు కోట్ పల్లి నర్సిములు, సాయిలు, ఉపాధ్యక్షులు సిహెచ్ రవి,పెంటప్ప,బిచ్చప్ప, రాజు,సి.వెంకటయ్య ,సి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5 నుంచి మీనావోలు లో మాస్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో) :** ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గం పరిధిలో గల ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు గ్రామంలో ఏప్రిల్ 5 నుంచి స్థానిక పిల్లిబోస్ గ్రౌండ్ లో ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్రీయ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించనున్నట్లు ముస్లి ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడాకారులకు క్రీడా అభిమానులకు ఈ టోర్నమెంట్ లో హాజరు కావాలని కోరారు.ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించేందుకు గాను ఎంట్రీలు పంపవలసిన ఆఖరి తేదీ ఏప్రిల్ 3 కాగా అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించి నమోదు చేసుకోవాలని వారు సూచించారు. టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమానంగా రూ.75 వేలు రన్నరప్ కు రూ.50 వేలు ఇవ్వడంతో పాటు సెమీ ఫైనల్ కు చేరుకునే ప్రతీ జట్టుకు రూ.10వేలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ (మీనవోలు) స్థల దాత పిల్లిబోస్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటిస్తూ రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి నిబంధనల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 991294641, 9063531748, 9010828776, 7995945346 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.








# ఆర్టీసీ బస్సు పై టోల్ గేట్ సిబ్బంది దౌర్జన్యం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 29:** సంగారెడ్డి జిల్లా కంకోల్ టోల్ గేట్ వద్ద కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టోల్ గేట్ సిబ్బంది కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సును గేట్ ఎత్తకుండా నిలిపివేశారు. అరగంట పాటు టోల్ గేట్ వద్దే బస్సును ఎర్రటి ఎండలో నిలిపివేశారు. దానికి కారణం టోల్ స్కాన్ కాకపోవడమే అని సిబ్బంది తెలిపారు. దాంతొ ఆగ్రహించిన ప్రయాణికులు టోల్ గేట్ సిబ్బంది తొ వాగ్వాదం చేయడం తొ చివరకు గేటును ఓపెన్ చేశారు. గేట్ లొ సాకేతిక లోపాలు ఏమన్నా ఉంటే మాన్యువల్ గా కూడ గేటు తెరువచ్చు. కాని టోల్ గేట్ సిబ్బంది నిర్లక్ష్యం తొ ప్రయాణికులు ఎర్రటి ఎండలో ఉండాల్సి వచ్చింది. ఇవే కాకుండా ఈ టోల్ గేట్ వల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. సంబందిత అధికారులు ఈ టోల్ గేట్ పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న దైద రవీందర్



**కట్టంగూర్ క్రైమ్ మిర్రర్:** కట్టంగూర్ మండలం ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన గోదాల శంకర్ రెడ్డి - నందినికుమార్తె - కుమారుడి ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని చిన్నారులను అశ్విరదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాద లింగస్వామి గౌడ్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాల రాంరెడ్డి ,మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ మల్లేష్ మాజీ సర్పంచ్, రేఖల శ్రీను, చెరుకు లింగస్వామి,కృష్ణయ్య,హేమంత్, మాద అభి, అర్జున్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్‌పేట్ సర్కిల్ 57వ డివిజన్ నాదర్గుల్ గుర్రం గూడలోని శ్రీ శ్రీ అవెన్యూ కాలనీలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటించి, స్థానిక ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో నెలకొన్న రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, స్ట్రీట్ లైట్స్ లోపాలు, పార్క్ అభివృద్ధి వంటి పలు ముఖ్య పనులకు సంబంధించిన విషయాలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మరియు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గోవర్ధన్, వైస్ ప్రెసిడెంట్ కుర్రా శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, విజయ్ రెడ్డి, విజయ్ మోహన్, నరసింహారెడ్డి, సంజీవ్, వెంకటేష్, శ్రీ రామ్, సనాథ్, రవీంద్రనాథ్, రాజేష్, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, శంకర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కోదాడ మార్చి 29( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: తెలుగు ప్రజల ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో ఉంటుంది. తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి తరలి వెళ్లి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోదాడ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయంతోనే నాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలోనే అధికారంలోకి తీసుకువచ్చి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి తెలుగు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారిందన్నారు. టిడిపి తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం



జరుగుతుందన్నారు. తెలంగాణలో రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్ళపల్లి సురేష్, జనపనేని కృష్ణ రావు , గురవయ్య, కట్టా సతీష్, కొల్లు సత్యనారాయణ, కోడె వాసు, చాపల శ్రీను, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, శోభన్ రాయబారపు ఆశిష్, సర్పంచులు చల్లా గురవయ్య, ఉమా పిచ్చయ్య, వేమూరి సతీష్, ఏటుకూరి సురేష్, నరేష్ రెడ్డి, రేవంత్ రెడ్డి , పాల్గొన్నారు.

# ఘనంగా కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం.

**కోదాడ మార్చి 29(క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ పబ్లిక్ క్లబ్ ను అగ్ర స్థానంలో నిలుపుతాం. వినోదం, వికాసం, విజ్ఞానం క్లబ్ లక్ష్యాలు నెరవేర్చుతాం. కోదాడ పబ్లిక్ క్లబ్ ను ఆదర్శంగా నిలుపుతాం. నూతన పాలక వర్గం ఏక గ్రీవ ఎన్నికకు పెద్దలకు కృతజ్ఞతలు. కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కత్రం సీతారాం రెడ్డి, పోటు రంగారావు. ఘనంగా కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం. సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ పబ్లిక్ క్లబ్ ను అగ్ర స్థానంలో నిలుపుతాం అని కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కత్రం సీతారాం రెడ్డి, పోటు రంగారావు లు అన్నారు. ఆదివారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన నూతనంగా పాలక వర్గ ప్రమాణ స్వీకారం లో పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాట్లాడుతూ క్లబ్ నియమ నిబంధనలు పాటిస్తూ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. క్లబ్ లక్ష్యాలు వినోదం, వికాసం,విజ్ఞానం సాధించేందుకు పాలక వర్గం కృషి చేస్తుందన్నారు. నూతన పాలక వర్గం కు సీనియర్ సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అందరి సూచనలు సలహాలు పాటిస్తూ, గౌరవ సభ్యుల సహకారం తో కార్య క్రమాలు నిర్వహిస్తూ తమ పదవులకు న్యాయం చేస్తామన్నారు. 1968 లో క్లబ్ ఏర్పడిన నాటి నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి దన్నారు. తమ పాలక వర్గం ఎన్నికకు సహకారం అందించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి



వీరేపల్లి లక్ష్మీనారాయణ,మాజీ ఎమ్మెల్యే లు వేనెపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, ఎన్నికల అధికారి ఎస్ఆర్ కే మూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గం లోని ఉపాధ్యక్షులు తోట రంగారావు ,గుండపునేని వెంకటసత్యనారాయణ ,సంయుక్త కార్యదర్శి గా వంగవీటి గురునాథం , కోటమర్తి విద్యాసాగర్ రావు ,కార్యవర్గ సభ్యులు గా తమ్మనబోయిన రామయ్య , అమరనాయిని శేషగిరిరావు, సుంకర సత్యనారాయణ , మేకల ప్రతాప్ ,ముంద్రా రవికుమార్ ,ఇర్ల నాగమునీందర్ రెడ్డి, కుక్కడపు వెంకటేశ్వర్లు (బాబు )లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పైడిమరి సత్తిబాబు, రావెళ్ల సీతారామయ్య, భరత రెడ్డి, నాగార్జున, పట్టాభిరెడ్డి, చింతలపాటి శ్రీను, వెంకటేశ్వరరావు గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం రైస్ మిల్లులో మహిళా మృతి

**-నిబంధనలు పాటించకపోవడమే ఘటన -కార్మికుల భద్రత పాటించని యాజమాన్యం**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :**నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో అరుణాచలం ఫుడ్ రైస్ మిల్లు పనిచేసే కార్మికురాలు జక్కపల్లి గ్రామానికి చెందిన పప్పుల కళ్యాణి వయస్సు (36) మృతి చెందింది వివరాల్లోకి వెళితే జక్కపల్లి నుండి రోజువారీగా రైస్ మిల్లులోకి కూలీగా పనికి వెళ్ళి పొట్ట ను పై నుండి తోక్కుతు జారి కింద పడడంతో పొట్టు మొత్తం ఆమెపై పడి ఊపిరాడక చనిపోయినట్టు స్థానికులు తెలిపారు.కార్మికులకు భద్రత పొట్టు వల్ల వచ్చే సూక్ష్మమైన దుమ్ము ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా ఆరోగ్య సమస్యలు పాటించాలని రక్షణ కవచాలు పని చేసే కార్మికులకు నాణ్యమైన మాస్కులు (ఎన్ 95), గ్లౌజులు, మరియు కళ్ళద్దాలు ( గ్లాస్ ) తప్పనిసరిగా ఇవ్వాలి అలాంటి ఏ నిబంధనలు పాటించకపోవడమే ఇలాంటి ఘటనలు జరుగుతాయని ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు వెంటిలేషన్ మిల్లు లోపల గాలి వెళ్లేలా యాజమాన్యం చూడాలని ఇప్పటికైనా కార్మికులు పాటించాలని ప్రజలు కోరుతున్నారు





## స్వామివారి కల్యాణానికి ముస్తాబవుతున్న శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయం

**కోదాడ మార్చి 29 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ మండలం గణపవరం గ్రామంలోని అతి పురాతనమైన ఆలయమైన శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయం స్వామివారి కల్యాణానికి ముస్తాబవుతుంది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్లా వరహాల రెడ్డి మాట్లాడుతూ.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఏప్రియల్ రెండవ తారీకు గురువారం రాత్రి 10 గంటలకు వేద పండితుల మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29 నుండి వచ్చేనెల నాలుగో తారీఖు వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని, కబడ్డీ క్రికెట్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కోదాడ మండల వ్యాప్తంగా ఉన్న భక్తులు, గ్రామ భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్యలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# క్రీడాకారులు క్రమశిక్షణతో ముందుకెళ్లాలి

**తుర్కయంజాల్, మార్చి 29:** తుర్కయంజాల్ బ్రాహ్మణపల్లిలోని జేబీ బృందావన్ కాలనీలో స్మార్ట్ క్రికెట్ అకాడమీని ప్రముఖ క్రికెటర్ అక్షత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ క్రికెటర్లు క్రమ శిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. సరైన మార్గదర్శకత్వంలో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అన్నారు. అకాడమీలో నాణ్యమైన కోచ్‌లు అందుబాటులో ఉన్నారని, వారి శిక్షణలో మంచి క్రీడాకారులు తయారయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షత్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి, అకాడమీ వ్యవవస్థాపకులు కొంతం మధుసూదన్‌రెడ్డి, ప్రొఫెషనల్ కోచ్‌లు సాలంద్ర మల్లేశ్, రమేష్‌గౌడ్, అజయ్ రైనా, దయానంద్ పటేల్, కొంతం శేఖర్ రెడ్డి, బబ్లురెడ్డి, సాయిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొండ్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-- టిడిపి జెండా ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో)** ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 44 వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది, ముందుగా కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ 1982 లో తెలంగాణ గడ్డపై హైదరాబాద్ నడిబొడ్డున ఎంతో పటిస్తాత్మకంగా పేదలు రైతులు బడుగు బలహీన వర్గాల కొరకు ఈ పార్టీని స్థాపించారని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కిలో రెండు రూపాయలు బియ్యం వృద్ధులకు పింఛన్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాదారణ పొందిన పార్టీ అని కొనియాడారు నేటికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు పలు రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పాదయాత్రగా బయలుదేరి నివాళులర్పించారు. అనంతరం




కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు ల స్పీచ్ తిలకించడం జరిగింది. అనంతరం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన సీనియర్ నాయకులకు హడ్ హక్ కమిటీ సభ్యులు మరియు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారికి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్ వద్దే విజయ్ గుత్తా సీతయ్య వనమ వాసు మంద వెంకటనారాయణ మందడపు సుధాకర్ మండపూడి శ్రీనివాస్ గుండెపిన్ని నాగేశ్వరరావు చింతనిప్పు నాగేశ్వరరావు మీగడ రామారావు రాజరాజేశ్వరి మేకల సత్యవతి చలసాని ఝాన్సీ నల్లమల రంజిత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.


**-గ్రామీణ ప్రాంతాలలో విబి జి రాం జీ ద్వారా ఉపాధి కల్పించాలి**

**-సాగర్ నీటిని ఏప్రిల్ 30 వరకు విడుదల చేయాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)** గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిచి -మార్కెఫెడ్ ద్వారా మద్దతు ధర రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. మార్కెఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నుంచి మొక్కజొన్నలను కారుచౌకగా కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, రైతులు క్వింటాకు రూ.800 నుంచి రూ.1000 మేర నష్టపోతున్నారని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా సమితి సమావేశం ఆదివారం గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. జాగర్లముడి రంజిత్ అధ్యక్షతన రెండవ రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గతేడాది మొక్కజొన్న లాభసాటిగా ఉండడంతో ఖమ్మం జిల్లాలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని ఆయన తెలిపారు. యాసంగి కోతలు కూడా ప్రారంభమయ్యాయని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎటువంటి కొర్రీలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని సురేష్ కోరారు. అనేక పంటలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో వివిధ దశలలో ఉన్నందున నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఏప్రిల్ 30 వరకు నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వారబంధి పెట్టిన రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఏప్రిల్ ఒకటి నుంచి 30 వరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పేదలు పట్టణాలకు వలస పోతున్నారని విబి జి రాం జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలన్నారు. పనికి సంబంధించి హాజరు విషయంలో పలు రకాల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎటువంటి అభ్యంతరాలు లేకుండా నిరంతరాయంగా ఉపాధి కల్పించి తక్షణం వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని సురేష్ డిమాండ్ చేశారు. పార్టీ శత వసంతాల ముగింపు సభను విజయవంతం చేసినందుకు పార్టీ కార్యకర్తలకు, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యర్థులు ఏకమై సిపిఐని దెబ్బతీయాలని ప్రయత్నం చేసినా ప్రజలు పార్టీకి అండగా నిలిచారని మరి కొన్ని స్థానాల్లో విజయం సాధించాల్సి ఉన్న వివిధ కారణాలతో ఓటమి చెందినట్లు సురేష్ తెలిపారు. పార్టీ నిర్మాణ కర్తవ్యాలపై దృష్టి సారించాలని గ్రామశాఖ నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు హేమంతరావు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్రెడ్డి పాల్గొన్నారు.




# ఈనెల 31లోగా ఆస్తి పన్ను లైసెన్స్ ఫీజులు చెల్లించండి

**ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఈనెల 31వ తేదీలోగా ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు చెల్లించాలని కమిషనర్ గజానంద్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గడువు సమీపిస్తున్నందున ఇంకా బకాయిలు ఉన్న వారు వెంటనే చెల్లించాలని కోరారు. గడువు దాటిన తర్వాత చెల్లింపులు చేస్తే నిబంధనల ప్రకారం పెనాల్టీలు విధించబడతాయని హెచ్చరించారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల కోసం పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొంటూ, ప్రజలు బాధ్యతగా వ్యవహరించి పన్నులు చెల్లించాలని కోరారు. చివరి తేదీకి ముందుగానే చెల్లించి జరిమానాలను నివారించుకోవాలని సూచించారు.

# అంకుశాపూర్‌లో ఘనంగా శోభయాత్ర

**ఆసిఫాబాద్ టౌన్ :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ గ్రామంలో శోభయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పటేళ్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయ పద్ధతుల్లో, భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ శోభయాత్ర గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ వీధులన్నీ ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడాయి. భక్తిగీతాలు, నినాదాలతో శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు అందరూ ఏకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా గ్రామ ఐక్యతను ప్రతిబింబించారు. శోభయాత్ర గ్రామమంతా ప్రదక్షిణగా తిరిగి, అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో ముగిసింది

# సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలిపిన వ్యక్తి బలరామ్

**మంచిర్యాల, 29 మార్చి ( ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన మాజీ సీఎండీ ఎన్. బలరామ్ సమాజ సేవలోనూ ఆదర్శప్రాయ వ్యక్తిగా నిలిచారని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు కొనియాడారు. ఉన్నత స్థానాలకు చేరుకున్నవారు తమ మూలాలను మరవకుండా సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో సింగరేణి ఎంప్లాయీస్, సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బలరాం కు పౌర సన్మానం, వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాకి మాధవరావు మాట్లాడుతూ, కింది స్థాయి నుంచి ఎదిగి సింగరేణి సీఎండీగా సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన నాయకుడిగా బలరాంను కొనియాడారు. ఉన్నత హోదాలో ఉన్నప్పటికీ చిన్ననాటి కష్టాలను మరచిపోకుండా పేదలకు చేయూతనిచ్చారని, "ఎందరో నన్ను ఆదర్శంగా భావిస్తారు, కానీ నాకు మాత్రం బలరాం ఆదర్శం" అని భావోద్వేగంగా తెలిపారు.